epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 42 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 09 జనవరి 2026 | పేజీలు : 05



ఆకట్టుకున్న ముగ్గులు

2



## వరంగల్ అభివృద్ధికి కేంద్రం నిధులు

- మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- వరంగల్‌లో విస్తృత పర్యటన.. ఘన స్వాగతం పలికిన నాయకులు

2 లో

## పేదలకు వరం ‘కల్యాణ లక్ష్మి’

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** పేదింటి ఆడబిడ్డల వివాహానికి రాష్ట్ర ప్రభుత్వం కల్యాణ లక్ష్మి పథకం ద్వారా రూ.1,16,116 ఆర్థిక సహాయం అందిస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రాష్ట్రంలోని నిరుపేద ప్రజల అభ్యున్నతే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. జఫర్ గడ్ మండల కేంద్రంలోని రైతు వేదికలో, అలాగే స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జఫర్ గడ్, ఐనవోలు మండలాలకు సంబంధించిన 77 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.77,08,932 విలువగల చెక్కులను, అలాగే 30 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.10,52,500 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా స్టేషన్ ఘనపూర్ మండలానికి సంబంధించిన 66 మంది కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు రూ.66,07,656 విలువగల చెక్కులు, 22 మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు రూ.11,18,500 విలువగల చెక్కులను అందజేశారు. అనంతరం కడియం శ్రీహరి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎక్కడా అవినీతి, అక్రమాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. కల్యాణ లక్ష్మి పథకానికి దరఖాస్తు చేసిన రెండు నెలల్లోనే లబ్ధిదారులకు చెక్కులు అందిస్తున్నామని, ఇందుకోసం ఎవరికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఎవరైనా డబ్బులు అడిగితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, తహసీల్దార్లు, సర్పంచులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.






# వరంగల్ అభివృద్ధికి కేంద్రం నిధులు

- మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలి
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు
- వరంగల్‌లో విస్తృత పర్యటన
- ఘన స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు





**హనుమకొండ, మన చౌరాస్తా:** కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే వరంగల్ అభివృద్ధి జరుగుతోందని, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పూర్తిగా విఫలమైందని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. హనుమకొండలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం భూముల అమ్మకాలపై ఆధారపడి పాలన సాగిస్తోందని తీవ్ర విమర్శలు చేశారు. రూ. 2 వేల కోట్ల కేంద్ర నిధులతో వరంగల్‌లో కీలక అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇస్తే నగరాలు, గ్రామాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని ప్రజలను కోరారు. తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఇదే తన తొలి అధికారిక వరంగల్ పర్యటన అని తెలిపారు. భద్రకాళి అమ్మవారి దర్శనం తనకు ఆధ్యాత్మిక శక్తిని ఇచ్చిందని, పార్టీ ప్రయాణానికి ఇది ఆశీర్వాదమన్నారు.

### వరంగల్‌కు రూ. 2 వేల కోట్ల కేంద్ర నిధులు

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వరంగల్‌కు గణనీయమైన అభివృద్ధి జరగలేదని, బీజేపీ నుంచి ఎంపీ లేకపోయినా కేంద్ర ప్రభుత్వం రూ. 2 వేల కోట్ల నిధులు కేటాయించిందన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ములుగు సమ్మక్క-సారక్క గిరిజన విశ్వవిద్యాలయం, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ వంటి ప్రాజెక్టులు కేంద్ర నిధులతోనే సాధ్యమయ్యాయని చెప్పారు. కాజీపేటలో రైల్వే కోచ్ తయారీ కేంద్రం వేగంగా నిర్మాణంలో ఉందని, త్వరలోనే ఉత్పత్తి ప్రారంభమవుతుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అభివృద్ధి చేయలేక ప్రభుత్వ, విశ్వవిద్యాలయ భూములను అమ్ముకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. వరంగల్‌లో రూ. 4 వేల కోట్లతో భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేస్తామని చెప్పి, ఒక్క పని కూడా ప్రారంభించలేదన్నారు. కాకతీయ, ఉస్మానియా, హైదరాబాద్ సెంట్రల్, మౌలానా ఉర్దూ విశ్వవిద్యాలయాల భూములపై ప్రభుత్వం కన్నేసిందని విమర్శించారు. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై సమగ్ర చర్చ జరగలేదని, భూముల కబ్జాలు, రైతు బంధు బంద్, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ బకాయిలపై చర్చే లేదన్నారు.

### మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇస్తే అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూడగలరని అన్నారు. అమృత్, స్మార్ట్ సిటీ, హృదయ్ వంటి పథకాల ద్వారా కేంద్ర ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి భారీగా నిధులు ఇస్తోందని తెలిపారు. మామునూరు విమానాశ్రయం కోసం రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ పూర్తిచేస్తే ఆధునిక విమానాశ్రయం నిర్మించేందుకు కేంద్రం సిద్ధంగా ఉందన్నారు.

### గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీకి మద్దతు

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో బీజేపీకి ప్రజల నుంచి విశేష మద్దతు లభించిందన్నారు. గతంలో 163 సర్పంచులు గెలిస్తే, ఇప్పుడు 900కు పైగా సర్పంచులు గెలవడం గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీపై పెరిగిన విశ్వాసానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి, రావు పద్మ రెడ్డి, పగడాల కాళీ ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతంరావు, తుళ్ళ వీరేందర్ గౌడ్, యువ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు గుండె గణేష్, ముఖ్య అధికార ప్రతినిధి ఎన్.వి. సుభాష్, మాజీ ఎమ్మెల్యేలు ఎం. ధర్మారావు, వన్నాల శ్రీరాములు, ఒంటేరు జైపాల్, మాజీ ఎంపీ సీతారామ్ నాయక్, కార్పొరేటర్లు చాడ స్వాతి, గుజుల వసంత, రావుల కోమల, అభినవ్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు గురువారం నాడు పర్యటించారు. ఈ సందర్భంగా కడిపికొండ బాపూజీ నగర్ వద్దకు చేరుకున్న రామచంద్రరావుకు బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు రావు పద్మారెడ్డి, జిల్లా బిజెపి నేతలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. బాపూజీ నగర్ నుండి భద్రకాళీ గుడికి భారీ బైక్ ర్యాలీతో బయలుదేరారు. ఈ సందర్భంగా హన్మకొండలో మీడియా సమావేశం, వరంగల్‌లో కార్యకర్తలతో సమావేశమయ్యారు.



# ప్రభుత్వ బాలికల కాలేజీలో ముగ్గుల పోటీ

**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల జనగామ నందు గురువారం కళాశాల విద్యార్థులకు సంక్రాంతి పండగను పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ శీకటి సునంద అధ్యక్షతన జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ నలమాస సునీత ఆధ్వర్యం లో రంగవల్లుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల ముగ్గులను వేశారు.ప్రకృతి,రైతులు,భారత దేశ అభివృద్ధి,మహిళా భద్రత, దేశ సైనికులను ఉద్దేశించి వివిధ రకాల రంగవల్లులను కళాశాల విద్యార్థులు తీర్చిదిద్దారు. భారత దేశ సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబించే విధంగా రంగవల్లులు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ పోటీలలో దేశానికి రైతు మరియు సైనికుడు ప్రాధాన్యతను ప్రతిబింబించే రంగవల్లి కి ప్రధమ బహుమతి లభించింది.ద్వితీయ బహుమతిగా సేవ్ ఎర్త్ సేవ్ వాటర్ రంగవల్లి కి,తృతీయ బహుమతిగా తెలుగు సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే సంక్రాంతి రంగవల్లి కి దక్కింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.










# ఆర్ఎంపీపై వేధింపులను మానుకోవాలి

## – సీపీ ఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** ఆర్ఎంపీ డాక్టర్ల పై వేధింపులను మానుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. కొమురవెల్లి మండల పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి తాడూరి రవీందర్ అధ్యక్షతన జరిగిన మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రథమ చికిత్స చేస్తూ పేద ప్రజలకు చిన్న చిన్న జబ్బులకు వైద్యం చేస్తూ జీవనం సాగేస్తున్న పరిస్థితి ఉంది కానీ కొంతమంది నాయకులు ఆర్ఎంపీలపై కక్షలకు పోయి బ్లాక్మెయిల్ చేస్తూ సంతోష్ కుమార్ ఆర్ఎంపీ డాక్టర్లను వేధింపులకు గురి చేస్తున్నారు. హాస్పిటల్‌కు కొన్ని గ్రామాల్లో ఏజెంట్లను నియమించుకొని వారి హాస్పిటళ్లకు రెఫర్ చేయించుకుంటున్నారు. అలా రిఫర్ చేయని ఆర్ఎంపీ డాక్టర్లపై కక్ష గట్టి వేధింపులకు గురి చేస్తున్న అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ పై చర్య చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో ఆర్ఎంపీ డాక్టర్లకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు ఇస్తానని వారు అన్నారు. అప్పటి నుండే గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీ డాక్టర్లు ప్రజలకు సేవ చేస్తూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు ప్రభుత్వం ఆర్ఎంపీ డాక్టర్లకి శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లు ఇచ్చి గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు ప్రథమ చికిత్స చేసే విధంగా చేసే విధంగా చూడాలని ఆయన అన్నారు. గ్రామాల్లో ఆర్ఎంపి డాక్టర్లపై దాడులు చేయడం కోసం ప్రోత్సహిస్తున్న కాంగ్రెస్ మెడికల్ వింగ్ చైర్మన్ ను అని చెబుతున్న చెబుతున్న డాక్టర్ సంతోష్ కుమార్ పై చ ట్టపరమైన చర్యలు తీసుకోవాలి తప్పుడు పద్ధతితో మాట్లాడుతూ ఈ రోజు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ హాస్పిటల్ ప్రభుత్వ డాక్టర్స్ లేని పరిస్థితుల్లో ప్రథమ చికిత్సగా ప్రజలకు సేవ చేస్తున్నా ఈరోజు కొమరవెల్లి మండలం అన్ని గ్రామాల్లో ఆర్ఎంపీలు వైద్యం బంద్ చేసే పరిస్థితి గ్రామాల్లో ఉంది ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన మెడికల్ వింగ్ పేరుతో ఆర్ఎంపీ లందరినీ ఒక గ్రూపు ద్వారా ఆర్గనైజ్ చేస్తూ నేను చెప్పినట్టు వినండి లేదంటే మీకు ఇబ్బందులు తప్పవు ఏది ఉన్న మీ పరిధిలో వైద్యానికి నా హాస్పిటల్కు పంపించండి అని వార్నింగ్ ఇస్తూ ఉన్న పరిస్థితి ఉన్నది కొమురవెల్లి మండలంలో గ్రామాల్లో పేదలుగా ఉన్న ఆర్ఎంపీ వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి ప్రయత్నం చేస్తున్న అక్షర హాస్పిటల్ డాక్టర్ సంతోష్ కుమార్ కొమురవెల్లి చేర్యాల మండలాల్లో ఉన్నటువంటి అన్ని గ్రామాల ప్రజలు విద్యావంతులు మేధావులు ప్రతిదీ పరిశీలిస్తూనే ఉంటారు ఏదైనా ప్రజలకు ఇబ్బంది వచ్చినప్పుడు ఎంతటి వారినైనా గ్రామాల్లో ఉన్నటువంటి ప్రజలు చైతన్యమై ప్రజలకు ఇబ్బంది వచ్చినప్పుడు ప్రజల పక్షాన పార్టీ స్వయంగా పోరాటంలో నిలబడతామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు శెట్టిపల్లి సత్తిరెడ్డి జిల్లా కమిటీ సభ్యులు బద్దిపడగ కృష్ణారెడ్డి అత్తిని శారద Ex DFCS డైరెక్టర్ తేలు ఇస్తారీ బక్కెల్లి బాలకిషన్ సార్ల యాదయ్య ఆరుట్ల రవీందర్ కర్రోళ్ల ఎల్లయ్య తాడూరి నరేష్ ఆరుట్ల దయానంద్ తదితరులు పాల్గొన్నారు.



# జనగామ పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా పిట్టల సతీష్



**జనగామ, మన చౌరాస్తా :** జనగామకు చెందిన కాంగ్రెస్ నాయకుడు పిట్టల సతీష్‌ను పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర ఓబీసీ సెల్ చైర్మన్, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు గురువారం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి లక్ష్మీనారాయణ, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షుడు లోకుంట్ల ప్రవీణ్ నుంచి పిట్టల సతీష్ నియామక పత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా పిట్టల సతీష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి తాను చేస్తున్న సేవలను గుర్తించి తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు, బీసీ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి, రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ బాలలక్ష్మి అక్క, రాష్ట్ర యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, పిసిసి సభ్యులు డాక్టర్ లక్ష్మీనారాయణతో పాటు కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ప్రతి ఒక్కరికీ పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బీసీ సెల్ అధ్యక్ష పదవిగా భావించకుండా బాధ్యతగా భావించి కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానని తెలిపారు.



# సంక్రాంతి సంబురాలు

## ఆకట్టుకున్న రంగవల్లు

**జనగామ, మన చౌరాస్తా :** తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతిని పురస్కరించుకొని జనగామ జిల్లా గుండ్లగడ్డలో సెంట్రల్ మినిస్టర్ ఆఫ్ టూల్స్ డిజైనింగ్ ఎంఎస్ఎం న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో మహిళలకు జ్యూట్ బ్యాగుల శిక్షణ నిర్వహిస్తున్నారు. సంక్రాంతి సందర్భంగా జె ఎస్ ఎస్ బోర్డు మెంబరు భాష్ప వరలక్ష్మి, పర్యవేక్షకులు బి.స్వరూపరాణి, గెస్ట్ ఫ్యాకల్టీ వి.మాధురి, బంద్రు వసంత మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సంక్రాంతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా సాగిన ఈ వేడుకల్లో స్థానిక మహిళలు వేసిన ముగ్గులు అందరినీ ఆర్శించాయి. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని నిర్వాహకులు అభినందించారు.






# జనగామ పోపా క్యాలెండర్ ఆవిష్కరణ

**జనగామ, మన చౌరాస్తా :** శ్రీ భక్త మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం పోపా క్యాలండర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో 2026 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. పద్మశాలి సంఘం అధ్యక్షుడు దోర్నాల వెంకటేశ్వర్లు, సంఘం నాయకులు kLN స్వామి, దోర్నాల శ్రీహరి, మచ్చ బాల నరసయ్య, ఏల జనార్దన్, కాముని శ్రీనివాస్ బాబు, మాదాసు ఎల్లయ్య, చింతకింది వేణుమాధవ్, చెరుపల్లి శ్రీహరి కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.

# మల్లన్నను దర్శించుకున్న సీపీ

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** బదిలీపై వెళ్తున్న సిద్దిపేట సీపీ విజయ్ కుమార్ గురువారం కొమురవెల్లి మల్లికార్జున స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు మల్లికార్జున స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వచనం అందించారు.







# రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**జనగామ, మన చౌరాస్తా :** జాతీయ రోడ్డు భద్రత మాసరోత్సవాల్లో భాగంగా గురువారం గ్రీన్వుడ్, సాన్ మారియా స్కూళ్లలో జనగామ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ వుడ్ హైస్కూల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఫ్యాన్ మారియా స్కూల్లో మైనర్ డ్రైవింగ్ పై అవగాహన కల్పించారు. వాన తనిఖీల సమయంలో మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుపడితే తల్లిదండ్రులను కోర్టుకు పంపిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జనగామ డీటీఓ శ్రీనివాస్ గౌడ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# అర్చక ఉద్యోగులందరికీ ఒకే వేతనం ఇవ్వాలి

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలోని దేవాలయాల మనుగడకు, ఆధ్యాత్మిక వైభవానికి మూలస్తంభాలైన అర్చకులు మరియు ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించాలని తెలంగాణ ఉద్యోగ జేఏసీ (JAC) డిమాండ్ చేసింది. గురువారం ఉమ్మడి మెదక్ జిల్లా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థాన కళ్యాణ మండపంలో జరిగిన జిల్లా స్థాయి సమావేశంలో రాష్ట్ర చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, కన్వీనర్ డి.వి.ఆర్. శర్మ మాట్లాడుతూ, దేవాదాయ శాఖలో నెలకొన్న వేతన వ్యత్యాసాలను మరియు పెండింగ్‌లో ఉన్న సమస్యలను ఏకరువు పెట్టారు.




**ప్రస్తుత దుర్భర పరిస్థితులు..**

రాష్ట్రవ్యాప్తంగా ఆదాయం ఆర్జిస్తున్న 686 దేవాలయాల్లో వేలాది మంది సిబ్బంది దశాబ్దాలుగా సేవలు అందిస్తున్నారు. అయితే, వీరిలో అత్యధికులు నేటికీ కేవలం ₹1500 నుండి ₹6000 మధ్య వేతనాలతో నిరుపేద జీవితాలను గడుపుతున్నారు. నిత్యావసర ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ రోజుల్లో ఈ వేతనాలు ఏమాత్రం సరిపోవని, ఇది వారి ప్రాథమిక హక్కులకు భంగం కలిగించడమేనని నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రధాన డిమాండ్లు...**

గ్రాంట్ ఇన్ ఎయిడ్ పూర్తిస్థాయి అమలు చేయాలి. ఉద్యోగ క్రమబద్ధీకరించాలి. ఒకే శాఖ ఒకే వేతన విధానం అమలు చేయాలి. ఆగిపోయిన పీఆర్సీ, ఇంక్రిమెంట్లు ఇవ్వాలి. ఆరోగ్య భద్రత కల్పించాలి. ఈ సమావేశం ఒక హెచ్చరిక కాదని, ఇది వేలాది కుటుంబాల ఆకలి కేకల ప్రతిధ్వని అని జేఏసీ నాయకులు పేర్కొన్నారు. 'మేము ఎవరితోనూ వివాదాలు కోరుకోవడం లేదు, కేవలం న్యాయమైన వాటాను మరియు గౌరవప్రదమైన జీవితాన్ని కోరుతున్నాం" అని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించని యెడల రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధమవుతామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ అధ్యక్షులు కృష్ణమాచారి, ఉద్యోగ సంఘమ్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఆలయ చైర్మన్ నరసింహ రెడ్డి, దేవాలయ స్థానాచార్యులు మల్లన్న స్వామి, ప్రధాన అర్చకుడు మల్లికార్జున్ ఉప ప్రధాన అర్చకులు సాంబయ్య, మల్లికార్జున్, భాస్కర్, రవి, వినయ్, బసవేశ్వర్, సాయి, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు చంద్ర శేఖర్, దేవాలయ ఉద్యోగ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు, ఉమ్మడి జిల్లా నుంచి అర్చక ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# మెరుగైన విద్యుత్ కోసం ప్రజా బాట

■ **మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్**

**జనగామ, మన చౌరాస్తా :** విద్యుత్ సమస్యలు పరిష్కరించి మెరుగైన విద్యుత్ సరఫరా కోసం ప్రభుత్వం ప్రజా బాట కార్యక్రమం చేపట్టిందని జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. గురువారం జనగామ మండలం శామీర్ పేటలో ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా అధికారులతో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, సర్పంచ్ గానిపాక వనిత మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు ఉన్న, గ్రామంలో పాత కరెంట్ పోల్లు తొలగించి, వాటి స్థానం లో కొత్త పోల్లు అవసరం ఉందా అని ప్రతి వార్డుల్లో తిరిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఈ కనకయ్య, ఉప సర్పంచ్ అల్లం నరేందర్, వార్డు సభ్యులు చింత రాజు, గద్ద నవీన్, జిట్టా పద్మ శ్రీనివాస్, మేకల స్వర్ణ లత నటరాజ్, నాయకులు బాల్నే సుధాకర్, తాండ్ర ప్రవీణ్, పత్తి నరేందర్, మంద్ర కుమార్, రాజు, కారోబర్ పాషా, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



# మండలంలో విస్తృతంగా పర్యటించిన మాల్దీవుల బృందం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** జాతీయ గ్రామీణ అభివృద్ధి పథకంలో భాగంగా మాల్దీవ్స్ దేశానికి చెందిన వివిధ శాఖల అధికారులు తో కూడుకున్న 35 మంది బృందం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో విస్తృతంగా పర్యటించారు. మొదటగా ఎంపీడీవో కార్యాలయం చేరుకున్న బృందానికి ఎంపీడీవో వీరేశం స్వాగతం పలకగా పంచాయతీ సెక్రటరీలు అధికారుల విధులు, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం వంగర గ్రామంలోని డాక్టర్ పివి రంగారావు భారీ కల గురుకుల పాఠశాల సందర్శించి గురుకులం ద్వారా విద్యార్థులకు అందుతున్న చదువు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా లైబ్రరీ కోసం 13000 రూపాయల విరాళాన్ని విదేశీయులు అందించారు. ముల్కనూర్ సొసైటీ, మహిళా సహకార డైరీ ని సందర్శించి రైతులకు మహిళా రైతులకు అందుతున్న సేవలు ఆర్థిక అభివృద్ధి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గజ్జెల సృజన రమేష్,జెడియం శ్రీనువాస్, ఎస్బియం సంపత్,లైజన్ ఆఫీసర్ నరసింహారెడ్డి,ఎన్ఐఆర్డి అధికారులు అరుణ్,శిరీష ఎంపిడివో వీరేశం,ప్రిన్సిపాల్ ఆఫ్రిన్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



# గట్లనర్సింగాపూర్‌లో పారిశుధ్య పనులు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** గట్లనర్సింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డుపై గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ ఆధ్వర్యంలో విస్తృతంగా పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్డు మీద ఇరువైపుల పేరుకుపోయిన మట్టిని, చెత్తను పారిశుధ్య కార్మికులచేత స్వయంగా పర్యవేక్షిస్తూ శుభ్రం చేయించారు. కొత్తకొండలో నిర్వహించనున్న ప్రసిద్ధ వీరభద్రస్వామి జాతర సమీపిస్తున్న నేపథ్యంలో, గ్రామం గుండా వెళ్లే ఇతర గ్రామాల ప్రజలకు సౌకర్యవంతమైన, సురక్షితమైన ప్రయాణాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. దాదాపు ఒక కిలోమీటరు మేర ఉన్న రోడ్డును రెండు రోజుల వ్యవధిలో పూర్తిస్థాయిలో క్లీన్ చేసి, జాతర సమయంలో ఎలాంటి ప్రమాద సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పారిశుద్యానికి సంబంధించిన ఫిర్యాదులు ఉంటే గ్రామపంచాయితీ కార్యాలయానికి వచ్చి వినతి పత్రం ఇవ్వవచ్చని, వాటిని పరిశీలించి తక్షణమే పరిష్కరించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సర్పంచ్ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్‌తో పాటు ఉపసర్పంచ్ బొడిగే శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి గుడికందుల మధు, వార్డు సభ్యులు బొల్లంపల్లి రాజయ్య, మాద్దుల అమర్, గ్రామపంచాయితీ సిబ్బంది, అలాగే ములుగు కిరణ్, అంగిడి చంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : వంగర గ్రామానికి చెందిన అనారోగ్య బాధితులను ఆదుకునేందుకు మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందజేశారు. తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న గ్రామస్తులకు నగదు సహాయంతో పాటు పండ్లు, కోడిగుడ్లు పంపిణీ చేసి ధైర్యం నూరిపోశారు. కార్యక్రమంలో భాగంగా బ్లడ్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న చింటుకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేయగా, తీవ్ర అనారోగ్యంతో ఉన్న రొద్ద కొమురమ్మకు రూ.2,500, కాలు ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న బత్తిని రాజయ్యకు రూ.2,500, లివర్ ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్న అల్లాడి శ్రీనివాస్‌కు రూ.10,000 సహాయం అందించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ, సమాజంలో పేదలు, అనారోగ్య బాధితులను ఆదుకోవడం తమ ముఖ్య లక్ష్యమని, అవసరంలో ఉన్న వారికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. గ్రామస్థులు మేఘన ఉమెన్స్ వెల్ఫేర్ సొసైటీ సేవలను



ప్రశంసిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

# ఏసీబీకి చిక్కిన కేయూ ఎస్ఐ శ్రీకాంత్

□ **పేకాట నిందితుడి నుంచి రూ.15 వేల లంచం డిమాండ్**

**హన్మకొండ, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లాలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) నిర్వహించిన ఆకస్మిక దాడిలో కేయూ పోలీస్ స్టేషన్ ఎస్ఐ శ్రీకాంత్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. పేకాట కేసులో నిందితుడిపై సానుకూలంగా వ్యవహరిస్తానని చెప్పి, రూ.15,000 లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ముందస్తుగా ప్రణాళిక సిద్ధం చేసిన ఏసీబీ బృందం, లంచం మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలో ఎస్ఐ శ్రీకాంత్‌ను పట్టుకుంది. ఆయన వద్ద నుంచి లంచం నగదును స్వాధీనం చేసుకుని, రసాయన పరీక్షలు నిర్వహించగా పాజిటివ్‌గా తేలినట్లు సమాచారం. ఈ ఘటనతో పోలీస్ శాఖలో కలకలం రేగింది.

# జాతి హక్కుల సాధనకు ఐక్య పోరాటమే మార్గం

- **ఓసి జెఎసి రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు**



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న ఓసి (ఓపెన్ కేటగిరీ) వర్గాలు నేటి పరిస్థితుల్లో తమ హక్కులు, అవకాశాల కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఓసి జెఎసి రాష్ట్ర కార్యదర్శి చకిలం రాజేశ్వరరావు స్పష్టం చేశారు. జాతి హక్కుల సాధన లక్ష్యంగా అందరూ కలిసి ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూర్ గ్రామంలో ఓసిల సింహగర్జన భారీ బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఓసి వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ విధానాల్లో తలెత్తుతున్న అన్యాయాలపై సమిష్టి స్వరం వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. హక్కుల కోసం ఉద్యమబాట పట్టినప్పుడే ప్రభుత్వాల దృష్టిని ఆకర్షించగలమని చెప్పారు.

**టెట్ అర్హత మార్కులు తగ్గించాలి..**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఓసి జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల నర్సింహారెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 11న హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించనున్న "ఓసిల సింహగర్జన" భారీ బహిరంగ సభ ఓసి ఉద్యమంలో కీలక మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఓసి వర్గాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగార్థులు పెద్ద ఎత్తున హాజరై ఈ సభను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తిట్ట తర్వాత మార్కులు ఓసీలకు ఎక్కువగా ఉండటం చేత పలువురు విద్యార్థులు ఉద్యోగాలు సాధించలేకపోతున్నారని తక్షణమే అర్హత మార్కును తగ్గించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

**ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలి : దొడ్డ మోహన్‌రావు**

జాతీయ, రాష్ట్ర స్థాయిల్లో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి ఓసిల సమస్యలపై సమగ్ర అధ్యయనం జరపాలని డిమాండ్ చేశారు. అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఓసి కుటుంబాలకు వర్తించే ఈడబ్ల్యుఎస్ (EWS) సర్టిఫికేట్‌కు ఎలాంటి షరతులు లేకుండా కనీసం ఐదు సంవత్సరాల పాటు కాలపరిమితి ఉండాలని కోరారు. తరచూ సర్టిఫికేట్‌లను పునరుద్ధరించాల్సిన పరిస్థితి వల్ల విద్యార్థులు, నిరుద్యోగ యువత ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఓసి వర్గాలకు విద్య, ఉద్యోగాలు, సంక్షేమ పథకాల్లో సముచిత న్యాయం జరగాలంటే నిరంతర ఉద్యమమే మార్గమని నాయకులు స్పష్టం చేశారు. ఈ సభ ద్వారా ఓసి హక్కులపై రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్పాటి శ్రీనివాస్‌రెడ్డి, శేఖర్ గుప్తా, అంచూరి వెంకట్రాజం,కొడకండ్ల సుదర్శన్‌రెడ్డి, పెంట పూర్తి రణధీర్, భూపతి విజయ్, రిటైర్డ్ డిఎస్పి రాజిరెడ్డి, కొడకండ్ల ప్రవీణ్‌రెడ్డి, గన్ను శ్రీను, తిరుపతిరెడ్డి, రమణారెడ్డి,భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొని సభను విజయవంతం చేయాలని ప్రజలను కోరారు.



# 'కొత్తకొండ' అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

- **శ్రీరామోజు శ్రీనివాస్**

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్ర స్వామి జాతర సందర్భంగా దేవాలయ పరిసరాల అభివృద్ధికి తాము పూర్తిగా కట్టుబడి ఉన్నామని భీమదేవరపల్లి మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ తెలిపారు. జాతర నిర్వహణకు సంబంధించి రోడ్ల మరమ్మతుల అవసరాన్ని దేవస్థానం ఈవో కోరిన వెంటనే కేంద్ర హోంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ స్వంత నిధులతో రోడ్డు మరమ్మత్తుల పనులు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా భక్తుల సౌకర్యార్థం రెండు హైమాక్స్ లైట్లు, రెండు బోర్లు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధి దృష్ట్యా బడ్జెట్ ప్రకారం కొత్తకొండ గ్రామానికి రూ.30 లక్షల విలువైన అభివృద్ధి పనులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, అలాగే భవిష్యత్తులో కొత్తకొండ దేవస్థానం అభివృద్ధికి అవసరమైన ఏ అంశమైనా తాను ముందుండి సహకరిస్తానని స్పష్టం చేసినట్లు శ్రీనివాస్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్, ఎర్రంచెట్టి ఉపేందర్, కంకల సదానందం, పయ్యావుల రాజు, జనగాని కుమారస్వామి, జుర్రు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజేతల కోసం సీఎం కప్



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** పల్లె నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సీఎం కప్పు క్రీడాకారులకు దోహదం చేస్తుందని ఎంఈఓ సునీత రాణి అన్నారు. వేలేరు మండలం మీదుగా భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలోకి సీఎం కప్ టార్చ్ ర్యాలీ ప్రవేశించింది. ఈ సందర్భంగా ముల్కనూర్ ఎస్సై రాజు కాగడా అందుకని క్రీడాకారులకు స్వాగతం పలికారు. వివిధ గ్రామాల మీదుగా ముల్కనూర్ కు చేరుకోగా ముల్కనూర్ గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి కాగడ అందుకొని అంబేద్కర్ వరకు క్రీడాకారులతో కలిసి టార్చర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివైస్ ఓ అశోక్, ఎంపీడీవో వీరేశం, పి ఈ టి లు సునీల్, చంటి తదితరులు పాల్గొన్నారు.




# 18న జరిగే సీపీఐ శతాబ్ది సభను విజయవంతం చేయాలి

- **సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్**

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా:** కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) ఆవిర్భావానికి 100 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా ఈ నెల 18వ తేదీన ఖమ్మం పట్టణంలో నిర్వహించనున్న శతాబ్ది బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ శ్రేణులు, వామపక్ష అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు చేపట్టిన పోరాటాలు, ఉద్యమాలను ఈ సభలో నెమరువేసుకుంటూ, భవిష్యత్తులో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ శతాబ్ది బహిరంగ సభకు సీపీఐ జాతీయ కార్యదర్శి రాజా, సీపీఎం సహా వామపక్ష పార్టీల జాతీయ స్థాయి నాయకులు హాజరవుతారని తెలిపారు. అలాగే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఈ సభకు హాజరవుతున్న నేపథ్యంలో, సభకు విశేష ప్రాధాన్యత సంతరించుకుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మంచాల రమాదేవి, మండల కార్యదర్శి ఆదరి రమేష్, నాయకులు సుంచు కుమారస్వామి, మార్పు సంజీవరెడ్డి, బోడ బాలరాజు, కవంపల్లి కిషన్, చిలుక శీను, సన్నిల రవి, పిట్టల రమేష్, స్వామి అరుణ్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ డైరీని సందర్శించిన వాగ్దేవి విద్యార్థులు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :**



స్థానిక శ్రీవాగ్దేవి డిగ్రీ కాలేజీ, హుజురాబాద్‌కు చెందిన B.Com (CA) ప్రథమ సంవత్సరం విద్యార్థులు తమ ప్రాజెక్ట్ వర్క్‌లో భాగంగా ముల్కనూర్ మహిళా కోఆపరేటివ్ పాల డైరీని సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాల సేకరణ విధానం, శుద్ధి ప్రక్రియ, ప్యాకింగ్, మార్కెటింగ్ మరియు సరఫరా వ్యవస్థపై అవగాహన పొందారు. అలాగే పాల డైరీ నిర్వహణకు అయ్యే ఖర్చులు, వచ్చే ఆదాయాలు, లాభనష్టాల విశ్లేషణ వంటి అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ తరహా ఇండస్ట్రియల్ టూర్స్ ద్వారా విద్యార్థులు తరగతి గదిలో పుస్తకాల ద్వారా నేర్చుకునే జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ అనుభవాన్ని కూడా పొందుతారని కళాశాల కరెస్పాండెంట్ ఏనుగు మహిపాల్ రెడ్డి తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు కొలిపాక రమేష్, సంపత్ పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**